భావితరాలకు భరోసా బీఆర్ఎస్సే

పార్టీలో చేరిన వారితో ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు

తల్లాడ, అక్టోబర్27: భారతదేశానికి బీఆర్ఎస్సే ప్రత్యామ్నాయమని, బాధ్యతతో పనిచేసే భారతీయ రాష్ట్ర సమితే భరోసా అని ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు అన్నారు. అన్నారుగూడెం గ్రామంలో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్, టీడీపీ, సీపీఎం పార్టీల నుంచి పలు కుటుంబాల వారు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, అభివృద్ధి చేయాలంటే కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో ఎమ్మెల్యే సండ్ర సౌజన్యంతో నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతున్నదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దుగ్గిదేవర వెంకట్‌లాల్, కోవెల కృష్ణయ్య, దొడ్డ చిన్నశ్రీనివాసరావు, సుంకర రోశయ్య, మారెళ్ల దేవేందర్, దుగ్గిదేవర సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు, బీసీ నాయకులు, యువజన విభాగం నాయకులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 27 : త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాలను ఇక్కడి నుంచే కొనసాగించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నియోజకవర్గం పార్టీ తాత్కాలిక కార్యాలయాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య శుక్రవారం ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో కార్యకలాపాలు జరుగుతాయని, సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రతిరోజూ ఏదో ఒక సమయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. పార్టీ కార్యాలయానికి ఇన్‌చార్జ్‌గా విశ్రాంత ఉపాధ్యాయుడు పాల నర్సింహారెడ్డిని సండ్ర నియమించారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కొత్తూరు ఉమామహేశ్వరరావు, వనమా వాసు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, యాగంటి శ్రీనివాసరావు, రఫీ, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, చాంద్‌పాషా, ప్రవీణ్, అమరవరపు విజయనిర్మల, మల్లూరు అంకమరాజు, సరస్వతి, నడ్డి ఆనందరావు, ప్రకాశ్, మాధురి మధు, కొండపల్లి రమేశ్‌రెడ్డి, అమరవరపు కృష్ణారావు, రఫీ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య

బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సండ్ర పరామర్శ

మృతుడి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే సండ్ర, నాయకులు

పెనుబల్లి, అక్టోబర్ 27: కొత్తకారాయిగూడెం, పాతకారాయిగూడెంలలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఇటీవల మృతిచెందిన వారి కుటుంబసభ్యులను శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట నాయకులు కనగాల వెంకట్రావు, చెక్కిలాల మోహన్‌రావు, దొడ్డపునేని శ్రీదేవి, రవి, మొగిలిపువ్వు వెంకటేశ్వరరావు, చీకటి మోహన్‌రావు, నరుకుళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కేసులు

ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి ఆర్డీవో అశోకచక్రవర్తి

సత్తుపల్లి, అక్టోబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ, అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల సంఘం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో అశోక చక్రవర్తి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్నికల ఉల్లంఘన జరుగుతుందని తమ దృష్టికి వస్తుందని, అటువంటి వాటిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. సమావేశంలో తహశీల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీవో జయరాం, కమిషనర్ సుజాత, సీఐ మోహన్‌బాబు, మాస్టర్ ట్రైనీలు, సెక్రటరీలు, ఎన్నికల అబ్జర్వర్లు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బెటాలియన్‌లో రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న బెటాలియన్ సిబ్బంది

సత్తుపల్లి రూరల్, అక్టోబర్ 27 : పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగారం 15వ బెటాలియన్‌లో పోలీసు అధికారులు, సిబ్బందికి శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరంలో అధికారులు, సిబ్బంది రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన కమాండెంట్ వెంకటరాములు మాట్లాడుతూ అన్నిదానాల్లో రక్తదానం గొప్పదని, రక్తదానంతో ఎందరో ప్రాణాలను కాపాడవచ్చన్నారు. కార్యక్రమంలో సహాయ దళాధిపతులు ఎం.ఉదయభాస్కర్ రావు, ఆర్.నాగేశ్వరరావు, ప్రభుత్వ వైద్యులు ఎన్.కిరణ్‌కుమార్, ఆర్ఐలు, ఆర్ఎస్సైలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలుష్యం లేకుండా చర్యలు చేపట్టాలి

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 27 : సింగరేణి మైన్స్‌లో కాలుష్యం పెరగకుండా చర్యలు చేపట్టాలని, వాటర్‌ట్యాంకులు ఏర్పాటు చేసుకోవాలని సింగరేణి డైరెక్టర్ జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జీఎం షాలెం రాజు, జేవీఆర్‌వోసీ పీవో వెంకటాచారిలతో కలిసి ఆఫ్ లోడింగ్ పాయింట్ ఆపరేషన్స్, మైన్స్ ప్లాన్స్ మీద అధికారులతో చర్చించి మాట్లాడారు. కార్యక్రమంలో జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ పీవో, అధికారులు పాల్గొన్నారు.

'సండ్ర' గెలుపును కాంక్షిస్తూ ప్రచారం

ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

కల్లూరు, అక్టోబర్ 27 : ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏఎంసీ వైస్‌చైర్మన్ కాటంనేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆయన చండ్రుపట్లలో ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదే విధంగా నవంబర్ 1న కల్లూరులో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు ప్రతిఒక్కరూ హాజరై ఆ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు గొల్లమందల ప్రసాద్, వల్లభనేని రవి, దొడ్డపనేని రవి, పైళ్ల రాధాకృష్ణ, రామారావు, రాయల రామారావు, రమేశ్, కోలా శ్రీను, తిప్పారెడ్డి రామకృష్ణ, గోపాలరావు, బోగినబోయిన గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు: చండ్రుపట్లలో నాయకుల ఇంటింటి ప్రచారం

పెనుబల్లి : గంగదేవిపాడులో ...

పెనుబల్లి, అక్టోబర్27: ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గెలుపే లక్ష్యంగా మండల బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు శుక్రవారం ముమ్మర ప్రచారం చేపట్టారు. గంగిదేవిపాడులో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆయనతో పాటు కనగాల జయలక్ష్మి, కనగాల సురేశ్‌బాబు, తీగల వెంకటేశ్వరరావు, సోమేశ్వరరావు, హతీరాం, నీత్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ, అక్టోబర్ 27: బీఆర్ఎస్ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి సండ్ర గెలుపు కోరుతూ బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. తల్లాడ పంచాయతీ పరిధి 2వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దూపాటి భద్రరాజు, జీ.వీ.ఆర్, నరేశ్‌రాజు, గుండ్ల వెంకటి, తేళ్లూరి రఘు, ఇజ్జగాని గోవిందరావు, మహేశ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సంక్షేమ పథకాలు నిలిపి వేయమనడం విడ్డూరం

విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 27 : తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ దుర్బుద్ధి బయటపడిందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ వ్యవహారశైలిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలు ఎన్నికల కోసం ప్రకటించినవి కావని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. రైతుల సంక్షేమం కోరని కాంగ్రెస్ ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలను నిలిపివేయాలని ఎన్నికల సంఘాన్ని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. విలేకరుల సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గొర్ల సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు రఫీ, మల్లూరి అంకమరాజు, ప్రవీణ్, అనిల్, కృష్ణారావు, చాంద్‌పాషా, నరసింహారెడ్డి, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

గువ్వల కుటుంబానికి పరామర్శ

సత్తుపల్లి, అక్టోబర్ 27 : సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన పట్టణ మెకానిక్ యూనియన్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి మాతృమూర్తి గువ్వల రామకుమారి మృతిచెందారు. మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేశ్ శుక్రవారం రామకుమారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు సంతాపం, సానుభూతి తెలిపారు. కౌన్సిలర్ చాంద్ పాషా, చిన్నంశెట్టి రాజ్యలక్ష్మి తదితరులు ఉన్నారు.

బీమా కొండంత ధీమా : సండ్ర

కల్లూరు, అక్టోబర్ 27 : కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బీమా కొండంత ధీమా అని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. కల్లూరు అంబేద్కర్‌నగర్‌కు చెందిన బీరవల్లి వెంకటమ్మ ఇటీవల మృతిచెందగా ఆమె భర్త రామకోటి, కుటుంబసభ్యులకు రూ.2లక్షల పార్టీ బీమా చెక్కును శుక్రవారం అందజేసి మాట్లాడారు. పార్టీలో కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు, జడ్పీటీసీ కట్టా అజయ్‌బాబు, ఎంపీపీ బీరవల్లి రఘు, రైతుబంధు సమితి సభ్యుడు లక్కినేని రఘు, నాయకులు పెడకంటి రామకృష్ణ, కాటంనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య